31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 22 జనవరి 2026 పేజీలు : 8

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

-ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 21: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామంలో దాతల సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,సర్పంచ్ ఉప సర్పంచ్ లు రెడ్డి రత్న,గుంటీ రవి,పోరండ్ల సర్పంచ్ ఉప సర్పంచ్ నక్క హరీష్,మల్లేశం గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, కడ మహేష్, సత్యనారాయణ, కొండ శ్రీనివాస్,నారాయణ,తోట గంగరాజం,శశి కుమార్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో అభివృద్ధి శంఖారావం

-ప్రజా ప్రభుత్వ సంకల్పానికి మరో నిదర్శనం
-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ధర్మపురి, చురకలు న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేలా విద్య, వైద్యం, సంక్షేమం, త్రాగునీరు వంటి మౌలిక రంగాల్లో సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టంగా వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రమైన ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పలు కీలక అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా పాల్గొని, అభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు కేవలం భవనాల నిర్మాణాలకే పరిమితం కాకుండా, సామాజిక మార్పు, అవకాశాల విస్తరణ, సమాన అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్నాయని వారు స్పష్టం చేశారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల భవన నిర్మాణానికి రూ.200 కోట్ల భారీ నిధులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి రూ.10 కోట్లు, శుద్ధ త్రాగునీటి అవసరాలను తీర్చే ఎన్టీపీ ప్లాంట్ నిర్మాణానికి రూ.17 కోట్లు, అలాగే ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు విద్య, ఆరోగ్యం, సంక్షేమం, మౌలిక వసతుల రంగాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించ నున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. ఒక రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందాలంటే పిల్లలు చదువులో ముందుకు రావాలని, యువతకు నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందాలని ఆయన అన్నారు. విద్య లేకుండా సామాజిక మార్పు సాధ్యం కాదని, చదువుతోనే పేదరికపు సంకెళ్లు తెగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే విద్యా రంగాన్ని ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యంగా -2లో

ఎస్సీ స్టడీ సర్కిల్ శాశ్వత భవన నిర్మాణానికి
నిధులు మంజూరు చేయాలి

-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 21 : అంబేద్కర్ ఎస్.సి. స్టడీ సర్కిల్ కు శాశ్వత భవన నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ధర్మపురి పట్టణానికి విచ్చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులకు వివిధ పోటీ పరీక్షలలో పోటీ పడటానికి, ఎస్సీ స్టడీ సర్కిల్ ఉచిత కోచింగ్, హాస్టల్ సేవలను గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు విస్తరించడానికి, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని ఎస్సీ స్టడీ సర్కిళ్ల 11 శాఖలను మంజూరు చేసిందని వెల్లడించారు. ప్రస్తుతం జగిత్యాల ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రైవేట్ భవనంలో ఉందని ఉప ముఖ్యమంత్రికి జీవన్ రెడ్డి వివరించారు. ఉచిత విద్యా శిక్షణకు తగినంత స్థలం లేదని, టాయిలెట్లు వంటి తగినంత మౌలిక సదుపాయాలు లేని రెసిడెన్షియల్ హాస్టళ్లకు, ఎస్సీ స్టడీ సర్కిల్ వద్ద సౌకర్యాలను అందించడానికి, దీని -2లో

గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

-గ్రామాలను అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే
-రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 21: గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామాలను అభివృద్ధి చేసు కుంటే మన తల్లికి సేవ చేసినట్లేననిరాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం జిల్లాలో నూతనం గా ఎన్నికైన సర్పంచులకు నూకపల్లి న్యాక్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్డబ్ల్యూ ఎస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మూడు విడతలుగా 385 మంది సర్పంచ్ లకు శిక్షణ అందిస్తున్నామని ఈ నెల 19 నుండి 23 వరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మొదటి విడుత 122

సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరు గుతుందని, ఇక్కడికి ఆహ్వానించినందుకు -2లో

కాంగ్రెస్లో చేరిన యువనేత నాగ సుమన్

-ప్రణవ్ సమక్షంలో చేరిక

చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 21 : హుజురాబాద్ పట్టణానికి చెందిన కోయల్కార్ భారతి –బాలాజీ, అయన కుమారుడు ఎబివిపి నాయకుడు నాగ సుమన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ప్రణవ్ ఆహ్వానించారు. మున్సిపల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే నిధులు కేటాయించామని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 21 : జగిత్యాల పట్టణంలోని పలు తాళాలు వేసిన ఇండ్లలో చొరబడి బంగారు ఆభరణాలను దొంగలించిన కేసులో అత్తినేని చంద్రమోహను రిమాండ్కు తరలించగా, ఈ కేసులో బుధవారం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోహిర్కర్ నిందితునికి రెండేళ్ల జైలుశిఓ, రూ.600 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు చంద్రమోహన్ 2025లో పట్టణంలోని పలు తాళాలు వేసిన ఇండ్లలో చొరబడి బంగారు ఆభరణాలు దొంగలించాడని,ఈ కేసులో సాక్ష్యాలను కోర్టు ప్రవేశపెట్టగా న్యాయమూర్తి శ్రీనిజ కోహిర్కర్ నిందితునికి రెండేళ్ల జైలుశిఓ, రూ.600 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్షపడడంలో కృషి చేసిన పిపి రాజేష్,కోర్టు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావులకు అభినందనలు తెలిపారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

మొదటి పేజీ తరువాయి.... శాశ్వత భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించారు. జగిత్యాల పట్టణంలో స్టడీ సర్కిల్ కోసం శాశ్వత భవనం నిర్మించడానికి ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఎస్సీ స్టడీ సర్కిల్ చేసిన అభ్యర్థన ప్రకారం 0-20 విస్తీర్ణంలో జగిత్యాల అర్బన్ తహసీల్దార్ ఎస్.ఆర్.ఎస్.పి క్యాంప్ వద్ద ఉన్న 0.25 విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే నంబర్ 218,219, 221 లో గుర్తించారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ పరిస్థితుల్లో జగిత్యాల జిల్లాలోని పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత కోచింగ్, హాస్టల్ సౌకర్యాన్ని అందించడానికి జగిత్యాల పట్టణంలో శాశ్వత భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అవసరం ఉందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంత్రికి తెలిపారు.

జనశక్తి పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న ముఠా సభ్యుడు అరెస్ట్,రిమాండ్

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 21: జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్న నలుగురు నింధితులను (తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, వంజరి సురేందర్ ఏ విశ్వనాథ్ ఏ బాదం సూర్య ప్రకాష్ రెడ్డి,పయ్యావుల గోవర్ధన్) లను ఈనెల 07 వతేదీన అరెస్ట్ చేసి 9ఎఎ పిస్టల్ స్వాధీనం చేసుకొని రిమాండ్ చేయడం జరిగింది.అట్టి కేసు దర్యాప్తులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూడ్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సుధాపల్లి సుధాకర్ ంశీ బాజన్న, వయస్సు:-50ఎ, ముస్తాబద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామానికి చెందిన బోయిని దేవరాజు ంఅగయ్య, 49 సం,నల్లగోండ జిల్లా తీ/ ఉట్కూర్ /శీ శాలి గౌరారం మండలం చెందిన దుబ్బ మధు /శీ అంజయ్య, వయస్సు:-30 అను వారు పై నలుగురు నిందుతులతో సంబంధం పెట్టుకొని జనశక్తి పేరుతో డబ్బున్న వ్యక్తులను బెదిరింపుల గురి చేసి డబ్బులు వసూలు చేయడం,రియల్ ఎస్టేట్, భూమి వివాదంలో జోక్యం చేసుకొని వారిని బెదిరించడం ద్వారా డబ్బులు అధికంగా సంపాదించవచ్చని ప్లాన్ వేసుకోగా సూడపెల్లి సుధాకర్,బోయిని దేవరాజు ను ఈనెల 09 తేదీన అదుపులోకి తీసుకిని రిమాండ్ చేయడం జరిగిందన్నారు.

ధర్మపురిలో అభివృద్ధి శంఖారావం

మొదటి పేజీ తరువాయి... తీసుకుందని స్పష్టం చేశారు.జిల్లాలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల ఒకే ప్రాంగణంలో పాఠశాల విద్యతో పాటు హాస్టల్ సదుపాయాలు, ప్రయోగశాలలు, లైబ్రరీలు, క్రీడా మైదానాలు, డైనింగ్ హాల్ వంటి అన్ని వసతులు కలిగి ఉండేలా రూపొందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాల పిల్లలు నగరాల్లోని కార్పొరేట్ పాఠశాలల స్థాయి విద్యను పొందే అవకాశం కల్పించడమే ఈ పాఠశాల లక్ష్యమని చెప్పారు. పేద పిల్లలకు మంచి అవకాశాలు లభిస్తే వారు రాష్ట్రానికి, దేశానికి నాయకులుగా ఎదుగుతారని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు.అలాగే, దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.10 కోట్లతో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు ఆధునిక ప్రయోగశాలలు, విశాలమైన గ్రంథాలయం, డిజిటల్ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవకుండా, స్థానికంగానే నాణ్యమైన డిగ్రీ విద్య పొందేందుకు ఇది ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.త్రాగునీటి సమస్య ప్రజల ఆరోగ్యంతో నేరుగా ముడిపడి ఉందని, శుద్ధ నీరు అందించడమే అనేక రోగాలకు నివారణ అని భట్టి విక్రమార్క అన్నారు. అందుకే రూ.17 కోట్లతో ఎన్టీపీ త్రాగునీటి ప్లాంట్ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రజలకు నిరంతరం శుద్ధ త్రాగునీరు అందుబాటులోకి వచ్చి, నీటితో వ్యాపించే వ్యాధులు తగ్గుతాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి కోసం ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను పూర్తిగా తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. వసతి లేకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలేయాల్సి వస్తోందని, ఆ సమస్య ఇకపై ఉండదని అన్నారు. మంచి వసతి, భద్రత, పఠన వాతావరణం కల్పిస్తే విద్యార్థులు చదువులో మరింత రాణిస్తారని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి అంటే వారి పిల్లలకు చదువు, అవకాశాలు అందించడమేనని స్పష్టం చేశారు.అభివృద్ధి అంటే కేవలం భవనాలు కట్టడమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు రావడమే అసలైన అభివృద్ధి అని భట్టి విక్రమార్క మల్లు గారు పేర్కొన్నారు. ఇంకా అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని, వాటిని దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పారదర్శకత, నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక అని పేర్కొన్నారు. రైతులు బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుందని, రైతు కుటుంబాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఎరువులు, విత్తనాలు, మద్దతు ధర, సాగునీటి సదుపాయాలు, మార్కెట్ లింకేజీ వంటి అంశాల్లో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చర్యలు తీసుకుంటోందని వివరించారు.గతంలో రైతులు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, పంటల భీమా, పంటల నిల్వ, మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక విధానాలు అమలు చేస్తున్నామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయం మాత్రమే కాకుండా గ్రామీణాభివృద్ధి కూడా సమానంగా ముఖ్యమని చెప్పారు. గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, నీరు, రహదారులు మెరుగైతే రైతు కుటుంబాల భవిష్యత్తు కూడా మెరుగవుతుందని అన్నారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని, మైక్రో ఇరిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక నీటిపారుదల పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. వ్యవసాయం లాభదాయకంగా మారేలా మార్కెట్ వ్యవస్థలో సంస్కరణలు ప్రవేశ పెడుతున్నామని తెలిపారు. రైతు ఆత్మగౌరవాన్ని పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పథకాలు ప్రకటించడం మాత్రమే కాదు, అవి నిజంగా అర్హుల వరకు చేరేలా కార్యాచరణ రూపొందించడమే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ప్రత్యేకంగా విద్యారంగంలో పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.విద్య అనేది పుస్తకాలకు మాత్రమే పరిమితం కాదని, వసతి, ఆహారం, భద్రత, పఠన వాతావరణం అన్నీ అవసరమని ఆయన అన్నారు. అందుకే ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని చెప్పారు. వసతిగృహాల నిర్మాణంతో విద్యార్థులు నగరాలకు వలస వెళ్లే పరిస్థితి తగ్గుతుందని, కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు.వసతి లభిస్తే విద్యార్థులు చదువుపై పూర్తిగా దృష్టి పెట్టే అవకాశం కలుగుతుందని, ఇది సామాజిక న్యాయం దిశగా ఒక కీలక అడుగని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇది ఒక్క వసతిగృహంతో ఆగదని, రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా వసతిగృహాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. విద్యార్థుల సంక్షేమం అంటే భవిష్యత్తు సామాజిక శక్తిని పెంపొందించడమేనని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల, డిగ్రీ కళాశాల, త్రాగునీటి కేంద్రం, వసతిగృహం వంటి నిర్మాణాలు సమాజంలోని వివిధ వర్గాలకు ప్రత్యక్ష లాభాన్ని అందిస్తాయని ఆయన తెలిపారు. వెనుకబడిన వర్గాలు విద్య, ఉద్యోగాలు, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం విస్తృతంగా పథకాలు రూపొందిస్తోందని చెప్పారు. అంకితభావంతో పనిచేసే విద్యార్థులకు ప్రభుత్వం అడ్డుగా ఉండదని, వారి వెన్నంటి నిలబడుతుందని పేర్కొన్నారు.సంక్షేమం అంటే కేవలం సబ్సిడీలు ఇవ్వడం కాదని, సమాన అవకాశాలు కల్పించడమే అసలైన సంక్షేమమని లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, రాష్ట్ర అభివృద్ధి అంటే గ్రామాల అభివృద్ధి అని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్,ఎమ్మెల్యే సంజయ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్, సి ఎం డి వరుణ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్, ఆర్డీఓ మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, ధర్మపురి మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.మొత్తంగా ధర్మపురిలో ప్రారంభమైన ఈ అభివృద్ధి కార్యక్రమాలు విద్య, నీరు, సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో కొత్త దిశను నిర్దేశిస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు ప్రజల జీవితాల్లో నాణ్యతను పెంచుతూ, సమగ్ర అభివృద్ధి లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ముందుకు సాగుతున్నాయని స్పష్టంగా కనిపిస్తోంది.

గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

మొదటి పేజీ తరువాయి...జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కు అభినందనలు తెలిపారు.గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలు పెట్టుకొని, ఎదురైన ఇబ్బందులను తట్టుకొని ప్రజల చేత ఎన్నికైన సర్పంచులకు శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు, గుర్తించిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. మనం శాశ్వతం కాదు, మన పదవులు శాశ్వతం కాదు, కానీ మనం చేసే పనులు ఎప్పటికీ శాశ్వతం అని ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తు ఉంటాయని తెలిపారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నులు ముఖ్యంగా గ్రామాలను అభివృద్ధి పరచాలంటే పాలనాపరంగా ఏం కావాలో ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకోవచ్చున్నారు. మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే, మన గ్రామానికి మంచి పని చేస్తే గ్రామ ప్రజలు మనల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. మనపేరు గ్రామంలో చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా అహర్నిశలు పనిచేయాలి. సర్పంచులు గా ఎన్నికైన ప్రతి ఒక్కరూ సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానం లో నిలపాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివి ధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించు కుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చే యాలని తెలిపారు. గ్రామంలో నిరుపే దలను గుర్తించాలని వారికి ప్రభుత్వం ద్వారా లబ్ది అందేలా చూడాలని, బాల్య వివాహాలపై అవగా హనా కల్పించాలని, యువతకు నైపుణ్య శిక్షణ అవకాశాలు అందేలా చూడాలని గ్రామ ప్రథమ పౌరులు గా మీరు అన్ని వర్గాల అభివృద్ధి కి మరియు గ్రామ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయితీ లకు 277 కోట్లు మంజూరు చేసిందని గత రెండు సంవత్సరాలుగా నిలిచిపో యిన కేంద్ర ప్రభుత్వ నిధులు 2000 కోట్లు త్వరితగతిన వచ్చేలా కృషి చేస్తున్నా మని తెలిపారు. వచ్చిన నిధులను గ్రా మంలో ప్రాధాన్యత ప్రకారం మరియు గ్రామసభలో తీసుకున్న తీర్మానాల ప్రకారం ప్రజా ఉపయోగ పనులను గుర్తించి వాటికోసం వినియోగించాలని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులుగా ఎ న్నికైన మీరు పంచాయితీ కార్యదర్శుల ను అలాగే ఇతర అధికారులను ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని సుపరిపాలన అందించాలని కోరారు.

పెగడపల్లికి జూనియర్ కాలేజీ మంజూరు చేయాలి

-నామినేటెడ్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

-డిప్యూటీ సీఎంకు మాజీ జడ్పిటిసి తాటిపర్తి శోభారాణి వినతి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 21 : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు చేయాలనీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పిటిసి తాటిపర్తి శోభారాణి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరారు. ధర్మపురిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాగ ఆయనను కలిసిన శోభారాణి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. పెగడపల్లి మండలంలో వివిధ పాఠశాలల్లో చదివి పదవతరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియేట్ చదవడానికి జగిత్యాల, మల్యాల ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం ఇబ్బందిగా ఉన్నదని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీ మంజూరు చేయాలనీ డిప్యూటీ సీఎంకు మంత్రి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో శోభారాణి విజ్ఞప్తి చేశారు. కష్టకాలంలో, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ పటిష్టతకు పాటుపడుతున్న సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులతో ప్రాధాన్యత ఇవ్వాలని శోభారాణి డిప్యూటీ సీఎం కు వినతిపత్రం అందజేశారు. తాను పెగడపల్లి జడ్పిటిసిగా, బతికేపల్లి సర్పంచ్‌గా, తన భర్త కరుణాకర్ రెడ్డి బతికేపల్లి సర్పంచ్, పెగడపల్లి ఎంపిపిగా పనిచేసి అభివృద్ధి ధ్యేయంగా పనిచేయ డమే కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేశామని, తనలా మహిళలు ఎందరో పార్టీ కోసం కష్టపడుతున్నారని వారికి నామినేటెడ్ పదవులతో భర్తీ చేసి తగిన గుర్తింపునివ్వాలని భట్టివిక్రమార్క కు వివరించారు. ఈసారి తనలాంటి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు అవకాశం కల్పించాలని డిప్యూటీ సీఎం కోరగా ఆయన సానుకూలంగా స్పందించారాని శోభారాణి తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యం

-జగిత్యాల పట్టణ ఎస్ఐ సుప్రియ

చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 21 : ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యమని జగిత్యాల పట్టణ ఎస్ఐ సుప్రియ అన్నారు. బుధవారం పట్టణంలో ఆర్లైవ్.. ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులతో కలసి వినూత్న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ చౌరస్తా వద్ద అటుగా వెళ్తున్న వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించిన వాహనదారులకు పువ్వులను అందించి అభినందించారు. హెల్మెట్, సీట్బెల్ట్ ధరించని వాహనదారులకు విద్యార్థులు పువ్వులు అందించి భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని కోరారు. అనంతరం ఎస్ఐ సుప్రియ మాట్లాడుతూ జిల్లాఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్లైవ్... ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.

ఘనంగా మార్కండేయ జయంతి

చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 21 : ధర్మపురి క్షేత్రంలోని గోదావరి ఒడ్డున గల మార్కండేయశ్వర స్వామి ఆలయంలో బుధవారం మార్కండేయ శ్వర జయంతి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పంచా మృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొజ్జ సంపత్ మంత్రోచ్చరణల మధ్య మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కొంక సుధీర్, ప్రధాన కార్యదర్శి భోగ మల్లేష్, ఉపాధ్యక్షుడు వెలగందుల అనిల్, బూర్ల సుమన్, బైరి మల్లేష్ పద్మశాలి నాయకులు కొంక రామ చందర్ మ్యాన రాజయ్య మ్యాన పూర్ణ చందర్, నక్క రాజేందర్, కటకం నరేందర్ వేముల రాజన్న ఆసం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

-నోడల్ అధికారి కొమ్మిడి లక్ష్మన్న

చురకలు విలేకరి, రాయికల్, జనవరి 21: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా తనిఖీ బృందం నోడల్ అధికారి కోమ్మిడి లక్ష్మన్న సూచించారు. బుధవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల, బాలుర, ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా పర్యవేక్షణ తనిఖీ బృందం పరిశీలించారు. తనిఖీలో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు , రికార్డుల నిర్వహణ ,మార్కుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం తదితర అంశాలను పరిశీలించారు. తరగతి గదిలో బోధన విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. విద్యార్థుల పఠనాసక్తిని పెంపొందించడానికి గ్రంథాలయ నిర్వహణ కమిటీని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృంద సభ్యులు శ్రీనివాసరావు, దాసరి రామస్వామి, ధర్మేందర్, శ్రీనివాస్ ,శ్రీధర్, రవీందర్, సంయుద్దీన్, లక్ష్మీరాం నాయక్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, కాపు శ్రీనివాస్, యం, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్ ,రవీందర్ ,మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, నాగరాజు, పద్మజ, తిరుమల ,గంగాధర్, వనిత, అలీ రాజా ,శివానందం, శ్రీకాంత్ ,రాము తదితరులు పాల్గొన్నారు.

అంతర్ విశ్వ విద్యాలయ క్రికెట్ పోటీలకు ఎంపిక

చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 21 : ఈనెల 27 నుండి కర్ణాటకలోని మైసూర్లో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు శాతవాహన యూనివర్సిటీ జట్టులో జగిత్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు చెట్టే మనోజ్, తపాలా హరీష్ ఎంపికై శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇటీవలే నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో వీరిద్దరూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల జట్టును ద్వితీయ స్థానంలో నిలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఇరువురు విద్యార్థులు వరుసగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం గమనార్హం. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ సాయిచంద్, సిబ్బంది అభినందించారు.

రూ.5 లక్షల ఎల్వోసి అందించిన మంత్రి అడ్లూరి

చురకలు విలేకరి, ఎండపల్లి, జనవరి 21 : ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లెల కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. ప్రభుత్వ తరపున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజే శారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం అండగా నిలబడు తుందని తెలిపారు. అవసరమైన వారికి ఎలాంటి ఆలస్యం లేకుండా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్ని పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి, ఉమ్మడి మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షు లు తాటిపర్తి శైలేందర్ రెడ్డికి జల్లెల కుమారస్వామి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు

-జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్

చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 21 : వయోవృద్ధులను వేదిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సేవల ప్రత్యేక సావనీర్‌ను, 2026 డైరీని అందజేసిన సీనియర్ సిటిజెన్స్ పై జరుగుతున్న వేధింపులను వివరించారు. అనంతరం సిఐ కరుణాకర్ మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులును వేధింపులకు గురి చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ తహసీల్దార్ హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సంయుక్త కార్యదర్శి నాయిని సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి

-ముత్యం పేటలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

-డిప్యూటి సీఎం భట్టిని కోరిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 21 : ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని, ముత్యంపేటలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి బుధవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కను కోరారు. బుధవారం జిల్లాలోని ధర్మపురి పట్టణంలో పర్యటించిన డిప్యూటి సీఎం భట్టిని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ప్రాంత దీర్ఘకాలిక ఆకాంక్ష అని,ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవడానికి ఫైల్ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉందని, ఈ విషయమై స్పందించి సుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కోరారు.షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సర్వే నంబర్ 286, 292లో 204 ఎకరాల భూమి ఉందని, కేవలం 70 ఎకరాల్లో షుగర్ ఫ్యాక్టరీ సంబంధించిన కార్యాయాలలు ఉన్నాయని,మిగిలిన 134 ఎకరాల భూమి నిరుపయోగంగా ఉందని, ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీని, సౌర ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో 20 ఎండబ్ల్యూ సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, దీంతో గ్రీన్ ఎన్దరీ ఉత్పత్తి, నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అదనపు ఆదాయం సృష్టించవచ్చన్నారు. విలువైన ఫ్యాక్టరీ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడవచ్చని, పునరుత్పాదక శక్తి ప్రోత్సహించవచ్చని, ఈ చర్యలు వ్యవసాయ సమాజం ప్రయోజనం కోసం నిర్మాణాత్మకంగా ఉపయోగించేలా చేస్తుందన్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ

ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

-జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 21 : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదన్నారు.మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడని గాంధీ పేరు లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి పాలకులు కుట్రలు చేస్తున్నారని రోపించారు. ఎంతోకాలంగా దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంజిఎస్ఆర్ఎ జిఎ ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపుదిద్దుకుందని,ప్రతి చేతికి పని,పనికి తగ్గ వేతనం అనే హామీని ఈ పథకం ద్వారా ప్రజలకు సిద్ధించ్చిందన్నారు.గ్రామీణ భారతంలో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును కల్పించిందని ఆమె గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 100 రోజులు ఉపాధికి కూలీలకు భరోసా కల్పిస్తూ హామీ ఇచ్చిందని,వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసిందన్నారు.మహిళలు ,భూమిలేని నీరు పేదలను శక్తివంతం చేసిందని కొనియాడారు.ఇంతటి మహోన్నత పథకానికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెడితే ఓర్వలేని బిజెపి ప్రభుత్వం,ఆయన పేరును తొలగించాలని నిర్ణయం తీసుకొని, గాంధీజీ పేరు మార్పు, విలువల పట్ల ఉన్న దీర్ఘకాల అని కర్యాన్ని ఆ నమ్మకాన్ని ప్రతిబింబించేలా చేస్తుందన్నారు. ప్రజాకేంద్రిత సంక్షేమ చట్టంతో జాతిపితకు ఉన్న అనుబంధాన్ని తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని విజయలక్ష్మి దుయ్యాబట్టారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి బిల్లులను ప్రవేశ పెట్టడం ద్వారా అత్యంత ఆందోళనకరమైన ఉద్దేశ పూర్వకమైన అడుగు వేసిందని, చరిత్రత్మకమైన హక్కుల ఆధారిత ప్రజల చట్టాన్ని బలహీనపరచడం భారతదేశంలో అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరు విలువలను తొలగించేందుకు చేసిన రాజకీయ కుట్ర అని ఆమె విమర్శించారు. అనాలోచిత నిర్ణయాలతో కేంద్రం వ్యవహరించడం ప్రజా వ్యతిరేకమని ఆమె పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేశారు. అనంతరం బాలికలకు, మహిళలకు ఇందిరా ప్రియదర్శిని ఉడాన్ కార్యక్రమంలో భాగంగా సానిటరీ న్యాప్ కిన్ లనీ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ, జున్ను కవిత, మహిళలు పాల్గొన్నారు.

లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సైట్ సమస్యలపై కలెక్టర్ దృష్టి

-ఎస్టిమేషన్లు తయారు చేయాలని ఆదేశాలు

-సర్పంచ్లతో సమావేశం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) జనవరి 21 : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్(లక్ష్మీనగర్ ప్లాట్స్) ప్లాట్లలో సమస్యలపై బుధవారం బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు.సర్పంచ్లు పల్లె ప్రతిమ పివీరావు(రత్నాపూర్), వనం రాంచందర్ రావు(లద్నాపూర్),పెయ్యల సంధ్య-సురేష్(అక్కేపల్లి) సర్పంచ్ లతో పాటు అన్ని శాఖల అధికారులతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.రోడ్లు, డ్రైనేజీ లు లేవని, విద్యుత్ సమస్యలు,త్రాగునీటి సమస్యలు తీవ్రంగా ఉందని సర్పంచులు తెలియచేసారు. దీనితో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎస్టిమేషన్స్ తయారు చేయాలనీ పంచాయితీరాజ్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అక్కేపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలపై విన్నవించగా గురువారం ఫీల్డ్ విజిట్ కి వస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశం లో మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్, ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్, తహసీల్దార్ పార్నంది సుమన్, ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డిఈ దాసరి రాజ్ కుమార్, ఏఈ మర్రి శృతి, ఎంపిఓ ఇట్టబోయిన మౌనిక, పిఆర్ ఈఈ శంకరయ్య, డిఈ అప్పల నాయుడు, ఏఈ వరలక్ష్మి, విద్యుత్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకట నారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ చందుపట్ల మణిదీప్ రెడ్డి, సెక్రటరీలు గంగుల సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక నాయకుని జన్మదిన వేడుకలు

చురకలు ప్రతినిధి కమాన్పూర్ జనవరి 21 : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని 8వ కాలనీలో కార్మిక కార్మిక నాయకుడు ఇరేని ఉదయ్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి సంస్థ ఆర్జి 2 పరిధిలోని ఓసీపీ 3లో ఏపీ ఆపరేటర్స్ ఆల్ ట్రేడర్ స్ వర్కర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అయిన ఈరేణి ఉదయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇండియా జనతా పరివార్ ప్రెసిడెంట్ కటకం మరియు టీపీసీసీ నాయకులు పెరిక శ్యామ్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతి, అడ్డాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఎస్సీ ఎస్టీ ఫిట్ సెక్రటరీ శంకర్ దయాల్ శర్మ కారం శ్యామ్ కారం నందు తదితరులు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

'శౌర్య' ఇండోర్ గేమ్స్ హాల్‌ను ప్రారంభించిన సిపి గౌష్ ఆలం

చురకలు క్రైమ్ ప్రతినిధి కరీంనగర్,జనవరి 21 : పోలీస్ అధికారులు , సిబ్బంది సంక్షేమంలో భాగంగా, వారి మానసిక ఉల్లాసం కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన 'శౌర్య' ఇండోర్ గేమ్స్ హాల్‌ను బుధవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అధికారికంగా ప్రారంభించారు.కమిషనరేట్ లోని అస్త్ర కన్వెన్షన్ హాలు పక్కన గతంలో వాడుకలో లేక, అచేతనంగా ఉన్న పాత యూనిట్ హాస్పిటల్ భవనాన్ని సీపీ ప్రత్యేక చొరవతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. దీనికి 'శౌర్య ఇండోర్ గేమ్స్ హాల్' అని నామకరణం చేసి, సిబ్బందికి అన్ని రకాల క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా పునర్నిర్మించారు.ఈ క్రీడా వేదికలో అధికారులు మరియు సిబ్బంది కోసం ఈ క్రింది వసతులను కల్పించారు. టేబుల్ టెన్నిస్ మరియు స్నూకర్స్, క్యారం బోర్డ్స్మసాజ్ చైర్ (విశ్రాంతి కోసం), టీవీ హాల్ ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఈ ఇండోర్ గేమ్స్ హాల్ హోమ్ గార్డ్ స్థాయి నుండి కమిషనర్ వరకు అందరికీ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.నిరంతరం విధులతో బిజీగా ఉండే పోలీసులు తమ మానసిక ఒత్తిడిని దూరం చేసుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా వారు మరింత ఉత్సాహంగా,సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని ఆయన అభిప్రాయపడ్డారు.పోలీసుల ఆరోగ్యం,మానసిక ఉల్లాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించి,ఈ హాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు కమిషనరేట్ సిబ్బంది కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు ఏసిపిలు,ఇన్స్పెక్టర్లు,కరీంనగర్ కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖతార్‌లో ఘనంగా సంప్రదాయ వేడుకలు

-ఆంధ్ర కళా వేదికలో ఉట్టి పడిన తెలుగుదనం
-ఆకట్టుకున్న భారత రాయబారి విపుల్ ప్రసంగం
-కార్యక్రమ నిర్వహణలో మంథని వాస్తవ్యుడు వేణు

చురకలు ప్రతినిధి కహాన్‌పూర్ జనవరి 21 : సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలో సంప్రదాయ పండుగలు ఘనంగా నిర్వహిస్తుండటం సహజం.కానీ మన తెలుగువారు ఖతార్ దేశంలో తెలుగు పండుగలు ఘనంగా నిర్వహిస్తుండడం మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతుంది.ముఖ్యంగా ఆంధ్ర కళావేదిక నిర్వహించిన సంక్రాంతి కి వస్తున్నాము అనే సాంస్కృతిక మహోత్సవ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మంథని వాస్తవ్యుడు రామడుగు వేణు మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర కీర్తిని ప్రపంచ దేశాలకు సందేశం ఇచ్చే విధంగా నిర్వహించడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు నటులు రాంకీ, నటి భూదేవి చేసిన నృత్యం జానపద గీతాలు పల్లె వాతావరణం తలపించాయి.యాంకర్ స్వప్న చౌదరి అద్భుతమైన యాంకరింగ్ చేయడం విశేషం.కార్యక్రమం జరుగుతున్నంతసేపు ఆ ప్రాంతమంతా నిశ్శబ్దంలోకి వెళ్లడం చెప్పుకోదగ్గ విషయం.అలాగే కృష్ణ చైతన్య, మాళవిక యుగళగీతాలు,డ్యాన్స్ మాస్టర్లు సత్యం తేజస్విని,నటుడు పృథ్వి కుమార్తె శ్రీలు చేసిన నృత్యం ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది.80 మందికి పైగా కళాకారులతో నృత్య నాటిక నిర్వహించారు.అలాగే 40 మంది కళాకారులతో శ్రీకృష్ణ లీల ప్రదర్శన వేలాది దీపాల వెలుగుల మధ్య కనువిందు చేసింది. ఏకేవి కమిటీ సభ్యులందరూ సంప్రదాయ ధోతీలు శాలువాలు ధరించడం మహిళలు పచ్చని చీరలతో ఆకర్షనీయంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో ఖతార్ లోని మన దేశ రాయబారి విపుల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ పిడి జనార్ధన్, అధ్యక్షులు రమణయ్య ప్రసంగించారు.

జర్నలిస్టు సమాజ సంక్షేమమే టీయూడబ్ల్యూజే హెచ్ 143 లక్ష్యం

-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందే వరకు పోరాటం కొనసాగిస్తాం
-జర్నలిస్టుల నివేశన స్థలాలపై ప్రభుత్వం స్పష్టత ప్రకటించాలి
-టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా

చురకలు విలేఖరి,సిరిసిల్ల, జనవరి, 21 : తెలంగాణ రాష్ట్రంలోని యావత్తు జర్నలిస్టు సమాజ సంక్షేమం, హక్కుల సాధనకై తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ హెచ్ 143 పోరాటం చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా అన్నారు.చందుర్తి నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నికలు మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో జరిగాయి.ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా లింగాల తిరుమల్, ఉపాధ్యక్షులు రాజూరి విష్ణు, ప్రధాన కార్యదర్శి మ్యాకల కొమురయ్య, కోశాధికారి మేడిశెట్టి మధు, కార్యదర్శి వంకాయల కార్తీక్, కొడగంటి గంగాధర్, గౌరవ అధ్యక్షులుగా లింగాల లింగయ్య, ఏనుగుల కృష్ణ, గౌరవ సలహాదారులు గొట్టే మనోహర్, కార్యవర్గ సభ్యులు రాజూరి సద్గుణ చారి, రాజురి రఘురాం, బొట్లవార్ శ్రీనివాస్, నక్క యాకూబ్, మర్రి నిశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా గత పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ల నేతృత్వంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందే వరకు యూనియన్ పక్షాన పోరాటం చేస్తామన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించాల్సిన నివేషణ స్థలాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు నివేషణ స్థలాలను వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఇటీవల విడుదల చేసిన జీవోను సవరించాలని టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. యూనియన్ ఆందోళన కార్యక్రమాలకు తలోగ్గిన ప్రభుత్వం జీవన జీవో ను సవరిస్తామని హామీ ఇచ్చారనీ గుర్తు చేశారు. చందుర్తి ప్రెస్ క్లబ్ బలోపేతం కోసం కృషిచేసిన అజీమ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లింగాల లింగయ్య ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమ్, జిల్లా నాయకులు అలీ, విజయ్ లతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన సర్పంచ్‌లను సన్మానించిన అధికారులు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 21 : ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను ఎంపీడీఓ గుండోజు సత్తయ్య , ఎంపీవో జోగం రాజు,ఈ జి ఎస్ ఏ పి ఓ కొమురయ్య లు బుధవారం మండల పరిషత్ కార్యాలయం లో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి నూతన ఓరవడిని సృష్టించారు.మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నారాయణ పూర్ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య ను , ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింలు ను తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్ ను , బండలింగం పల్లి సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ ను, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ను ,కోరుట్ల పెట సర్పంచ్ మేడిపల్లి జ్యోతి ని, బుగ్గ రాజేశ్వర్ తండా సర్పంచ్ అజ్మీరా తిరుపతి నాయక్ ను హారిదాస్ నగర్ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ ను , దుమాల సర్పంచ్ సోమారపు శరవింద్ ను , బాకూర్ పల్లి సర్పంచ్ ఆజ్మీరా రాజు నాయక్ ను , అక్కపల్లి సర్పంచ్ మదాస్ స్రవంతి ని, గుండారం సర్పంచ్ మూడవత్ సరోజా ను, కోరుట్లపేట సర్పంచ్ మేడిపల్లి జ్యోతి ని, రాచర్ల బాకూర్పల్లి సర్పంచ్ బొడ్డు జయశ్రీ ని , కిష్టు నాయక్ తండా సర్పంచ్ నిర్మాల ను , దేవుని గుట్ట తండా సర్పంచ్ దరవత్ సుజాతలను మండల పరిషత్ అధికారులు సన్మానించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 21 : ఎల్లారెడ్డిపేట మండలం దుమాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందె సతీష్ ఆధ్వర్యంలో మానాల స్వప్న 47500,బాస రవితేజ లకు 33000 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుళ్ళ మధు యాదవ్, నాయకులు కదిరే శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అనవేని రవి యాదవ్,వార్డ్ మెంబర్లు రామిండ్ల రజిత,స్వామి నాయకులు కర్రోళ్ల రాజు ధర్మారపు రవి మల్యాల ఎల్లం కురుకుంట్ల కురుకుంట్ల దావీద్ చిట్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.రెండో వార్డ్ మెంబర్ రామిండ్ల రజిత స్వామి పాల్గొన్నారు.

టిజిజెఎల్ఎ 475 నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

-డిఐఇఓ శరత్ కుమార్

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 21 : తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజిజెఎల్ఎ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సిరిసిల్లలో జరిగింది. ఈ సందర్భంగా టిజిజెఎల్ఎ 475 నాయకులు డిఐఇఓ శాలువాలతో సన్మానించి మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఐఇఓశరత్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మన జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించడానికి మీ వంతు సహకారం అందించాలని వారు చెప్పారు .వచ్చే విద్యా సంవత్సరంలో అధికంగా ప్రవేశాలు కల్పించే విధంగా మీరు ప్రయత్నం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సామల వివేకానంద్ ,దేవయ్య,కనకయ్య, చంద్రమౌళి, రాజయ్య,గజానంద,పాపారావు,రాజేశ్వరరావు,విజయ్ కుమార్, రమేష్ బాబు ,రవీందర్,శ్రీనివాస్,మొదలగువారు పాల్గొన్నారు.

1ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీగా టీ ప్రవీణ్ రెడ్డి నియామకం

చురకలు ప్రతినిధి కహాన్‌పూర్ జనవరి 21 : సింగరేణి సంస్థ ఓసీపీ 1 ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీగా ప్రవీణ్ రెడ్డిని నియమించారు.ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు ఆర్ జి త్రీ ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో, బ్రాంచ్ కమిటీ నాయకులు ఎన్ శ్రీనివాసరావు , జక్కుల దామోదర్ రావు , వెంకటేశ్వర్లు గౌడ్, కాంతాల కిషన్ రెడ్డి ఫిట్ సెక్రటరీలు కిషన్ నాయక్ సదానందం గారు మాజీ ఫిట్ సెక్రటరీ వెంకటస్వామి గారు సీనియర్ నాయకులు సాంబయ్య రాజన్న, తిరుమలేష్, నాగరాజు, నరేష్ ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మార్కండేయ జయంతి వేడుకలు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 21 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.మార్కండేయ జయంతి పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు గోంగళ్ళఆనందయ్య, ఊమాశంకర్‌లు స్వామి వారికి స్వస్తి పూణ్యావచనం,అష్టద్విపాలకుల పూజ, నవగ్రహారాదనపూజ,గౌరిపూజ, మార్కేండేయా అష్టోత్తర,రుద్రాభిషేకం, భహ్మకలశపూజ,రుద్రహోమం,పూర్ణ హూతి,ఆశీర్వచన పూజ,ప్రత్యేక పూజలు

నిర్వహించారు.అనంతరం మహిళలు మంగళ హారతులతో రాగా స్వామి వారి చిత్రపటం పత్యేక వాహనంలో ఏర్పాటు చేసి శోభా యాత్ర గ్రామ పుర వీధుల గుండా కన్నుల పండుగగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో సత్సంగ సధనం అధ్యక్షులు బ్రహ్మ చారి లక్ష్మారెడ్డి,సి ఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రహూల్ రెడ్డి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్, ఉపాధ్యాక్షులు గాజుల దేవాదాస్, సుంకి భాస్కర్, ప్రదాన కార్యదర్శి రాపెల్లి ఆంభదాస్,సర్పంచ్ ఎలగందుల నర్సింహులు ,ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి,కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి, పార్టీలకు చెందిన నాయకులు పద్మశాలి సేవా సంఘం సభ్యులు, మహిళలు ఈ వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శంచుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

చెదిరిన కళ...ఆగిన వైద్యురాలి గుండె...

-తల్లిదండ్రుల కళలు కన్నీళ్లే మిగిల్చాయి
-కళ్లముందే కన్న బిడ్డది ఆగిన శ్వాస
-27 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ ఓ యువ వైద్యురాలి కన్నుమూత

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పట జనవరి 21 : డాక్టర్ అయిన బిడ్డను చూసి మురిసిన మూన్నాళ్ళకే ఆ తల్లిదండ్రుల కళలు ఆవిరై కన్నీళ్లు పెట్టాయి.. బిడ్డను డాక్టర్ ను చేయాలని కష్టపడి చదివించారు. మెడికల్ కళాశాలలో ఎండి చదువుతుండగా

ఇంతలోనే గుండెపోటుకు గురై 27 రోజులుగా హస్పిటల్లో మృత్యువుతో పోరాడతూ వారి ముందే తుది శ్వాస విడిచిన విషాదఘటన ఇవాళ చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మోతె ప్రేమ్ కుమార్ యశోద దంపతుల పెద్ద కుమార్తే రోస్లిన్ (27) రష్యలోని ఎంబీబీఎస్ పూర్తిచేసి సిరిసిల్ల ఏరియా, ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ హస్పిటల్ లో రోగులకు వైద్యం అందించింది. చదువుతున్న సమయంలోనే రాజన్నపేటకు చెందిన సాయిబాబాతో మతాంతర ప్రేమ వివాహం చేసుకుంది. అనంతరం ఎండి హైద్రాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో బయోకెమిస్ట్రీ రెండో సంవత్సరం పూర్తి కావస్తుంది. ఇంతలోనే గర్భం దాల్చడంతో వారి ఇంట్లో మురిసిపోయారు. కానీ ఆ మురిపం మూడు నెలలకే మృత్యువు కబలించింది. గత డిసెంబర్ లో జ్వరం రావడంతో ఇంటికి వచ్చి మందులు వాడుతుంది. అదే నెల 24 న ఇంట్లో కుర్చీలో కుసున్నప్పుడే ఒక్కసారిగా ఊపిరి ఆగిపోవడంతో వెంటనే ఇంట్లో వారు సిపిఆర్ చేసి స్థానిక ప్రైవేట్ హస్పిటల్ లో చేర్పించారు. డాక్టర్లు సుమారు 40 నిమిషాల పాటు సిపిఆర్ చేసి శ్వాసను అందించి మెరుగైన వైద్యానికి హైద్రాబాద్ లోని ఓప్రైవేట్ హస్పిటల్ కు తరలించి అక్కడ 4 రోజులు చికిత్స అందించారు. సుమారు రూ.7లక్షల వరకు ఖర్చుచేశారు. రికవరి కాకపోవడంతో తిరిగి ఎల్లారెడ్డిపేటకు తీసుకు వచ్చి చికిత్స అందించారు. మళ్లీ హైదరాబాదులోని మరో హాస్పిటల్లో చేర్పించారు. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.. పేదలకు వైద్యం అందించాలని తన కూతురు తపన చెదిరిందని గుండెలు అవిసేలా రోదించారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

మీకోసం మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారు

-కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 21 : వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యులను గుర్తుంచుకోవాలని తమపై తమ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో నీ బస్టాండ్ వద్ద అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలు నివారించే బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం "అరేవ్ అలీవ్ "కార్యక్రమంలో భాగంగా కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత పాటించినప్పుడే వాహనాలు ప్రమాదాలకు గురి కావని అన్నారు. ప్రమాదాలకు కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం అతి వేగంగా వెళ్లడం ముఖ్య కారణమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చాలామంది రోడ్డు భద్రత పాటించడం లేదని దీంతో ఎదురుగా వచ్చే వారికి సైతం ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. మొబైల్ మాట్లాడుతూ నడపడం ప్రమాదకరమని సూచించారు. తమపై కుటుంబ సభ్యులు ఎంతో ఆధారపడి ఉంటారని వాహనంపై వెళ్లేటప్పుడు తగు సూచనలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ భూక్య బాలాజీ నాయక్, , దాసి సతీష్, ఎం ఏ రమీజ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనే దేశానికి వెన్నెముక

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 21 : భారతదేశానికి మోడీ పాలనే వెన్నెముక అని రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొమ్ముగట్టయ్య పేర్కొన్నారు.కొమ్ము గట్టయ్య 20 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి న్యూ మారేడుపాక ఎస్సీ కాలనీ రెడ్డి కాలనీ గోపాల్ నగర్ ప్రాంతం నుండి బిజెపి అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈసారి ఈ 20వ వార్డులో తాము గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. గతంలో కార్పొరేటర్లు చేయని అభివృద్ధి తాను చేసి చూపిస్తానని ఈసారి ప్రజలకు హామీ ఇస్తున్నారని ఆయన అన్నారు. రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రామగుండం కార్పొరేషన్ లో జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. అలాగే రామగుండం కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో బలపడిందని పేర్కొన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో రామగుండం కార్పొరేషన్ లోని 60 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని కొమ్ముగట్టయ్య ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు ఎవరున్నా గెలుపు మాత్రం తమదేనని ఆయన అన్నారు. దేశానికి మోడీ చేస్తున్న సేవలే తన గెలుపుకు సహకరిస్తాయని అన్నారు. రామగుండం కార్పొరేషన్ లోని 20 వార్డు ప్రజలు తమను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేద్దాం



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 21 : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో సకల సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ కోర్కొప్పుల సత్యనారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్గా కోరికొప్పుల సత్యనారాయణ గౌడ్ ప్రమాణస్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి హాజరయ్యారు. కాగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేద్దామని వారు అన్నారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు రుద్రపట్ల జయంతి శర్మ, ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్, ధర్మకర్తలు సాగి సంతోష్ కుమార్, రేకుంట్ల రవి, నరేండ్ల శ్రీనివాసరావు, మాటూరి సమ్మయ్య, చింతల రాజిరెడ్డి, జనగామ హేమలత, అశోక్ తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు గ్రామ ఉపసర్పంచ్ జనగామ సదానందం, పేరాల మహేశ్వర రావు, జనగామ కృష్ణస్వామి ,జనగామ హేమలత ,బుచ్చిబాబు, పూట్ల గోపాల్ రెడ్డి ,రామగిరి స్టాలిన్ ,విజయగిరి సదాశివాచారి, ఈగ ప్రశాంత్ ముసుగుల మల్లారెడ్డి, గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్, మాటూరు లక్ష్మణ్ ,తాటి నారాయణ గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్ తాటి సమ్మయ్య గౌడ్, కోర్కొప్పుల మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి ధీమా భీమా చెక్కు

-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 21 : కుటుంబాలకు భీమ భీమా చెక్కు అని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.బుధవారం విద్యుత్ ప్రమాద భీమా చెక్కును ఎమ్మెల్యే విజయరమణ రావు చేశారు.పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో గత సంవత్సరం మే2న 28వ వార్డుకి చెందిన ఉప్పు శంకర్ ఇంటి నందు గజ్జెల శ్రీనివాస్ (కరీంనగర్ చింతకుంట నివాసి)ప్లంబింగ్ వర్క్ చేస్తుండగా విద్యుత్ షాక్ తో శ్రీనివాస్ ప్రమాదవశాత్తు మరణించడంతో నష్టపరిహారం కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,విద్యుత్ శాఖ ద్వారా 5,00,000/- లక్షల రూపాయలను శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అయినా గడ్డం వైష్ణవి, దివ్య, కనకలక్ష్మి కు విద్యుత్ శాఖ అధికారులతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఈ ఆంజనేయ రావు, పెద్దపల్లి పట్టణ ఎ.ఈ శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

చురకలు విలేకరి, రాయికల్, జనవరి 21 : రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలోని శ్రీ సీతారామ ఆలయ నూతన కమిటీ ని బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గా కోసరి మహేష్, వైస్ చైర్మన్ గా లావుడియా నందు, క్యాషియర్ గా బలుసు రంజిత్, కోశాధికారిగా కుర్ర సుధాకర్, కార్యవర్గ సభ్యుడిగా కొండవేని శేఖర్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

బోధన్ కేసులో సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధులలో తీసుకోండి

-టి సి టి ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి,21 : రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా బోధన్ వాణిజ్య పన్నుల శాఖలో ప్రభుత్వ ఖజానాకు చెల్లించవలసిన బకాయిలను ఒక ఆడిటర్ మరియు కొంతమంది రైస్మిల్ యజమానులు కలిసి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినారు ఆ సందర్భంలో విచారణ చేయగా బోధన్ చాలన్ కేసులో వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన అధికారులను ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగింది వాస్తానికి ఒక ఆడిటర్ లాలూవీపడి మరియు కొంతమంది రైస్ మీల్ యజమానులు కలిసి కుక్కుర్తి బడి ప్రభుత్వ ఖజానాకు కట్టవలసిన బకాయిలను కట్టకుండా ఒక ఆడిటర్ అన్ని రకాలుగా పొరపాటు చేసి అధికారులపై మరియు ఉద్యోగుల పై ఆడిటర్ చేసిన తప్పులను ఉద్యోగుల మీద నెట్టేసి అతను తప్పించుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేసినారు అలాంటి సమయంలో అప్పటి అధికారులు బోధన్ చాలన్ కేసులో అన్ని కోణాలలో విచారణ చేయగా దానిలో ఆడిటర్ మరియు రైస్ యజ మానులు చేసిన తప్పుడు విధానాలలో ఉద్యోగుల కూడా హస్తముందని చెప్పి బోధన్ వాణిజ్య పన్నుల శాఖలు అప్పుడు పని చేసిన చాలామంది ఉద్యోగులను అధికారులను సస్పెండ్ చేసి విచారణ చేసి అన్యాయంగా అధికారులు ఉద్యోగులు జైలు జీవితం కూడా అనుభవించినారు దాన్ని తర్వాత వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన పై స్థాయి అధికారులందరూ కలిసి బకాయిలు పడ్డ రైస్ మిల్ల వద్ద తిరిగి మళ్లీ ప్రభుత్వ ఖజానాకు రావలసిన రెవెన్యూ కూడా కట్టించారు.అప్పటి నుండి ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన ఉద్యోగులను సస్పెండ్ చేసిన వారిని ఇప్పటివరకు కొంతమందిని తిరిగి తీసుకున్నారు మిగిలిన ఉద్యోగులను కూడా తిరిగి విధులలో తీసుకోవాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వాణిజ్య పనుల మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ ఎం రఘునందన్‌రావు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.కొన్ని సంవత్సరాలుగా ఈ ఉద్యోగులు సస్పెండ్ అయినప్పటి నుండి వారి కుటుంబాలలో అనేక రకాల ఇబ్బందులు పడుతూ వారి తల్లితండ్రులను వారి పిల్లలను వారి కుటుంబాలలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ మానసికంగా కుమిలి పోతున్నారు కావున వారి వారందరినీ తిరిగి మళ్లీ తిరిగి ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.వాణిజ్య పన్నుల శాఖలో సస్పెండ్ అయినప్పటి నుండి ఇప్పటివరకు వారికి సరి అయిన జీతం రాక వారి కుటుంబంలో ఉన్న తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బందులలో ఉన్న భార్యను పిల్లలను పోషించడానికి నాన్న రకాల అవస్థలు పడుతున్నారు కావున మానవత్వం తో ఆలోచించి వారికి కూడా తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. కొంతమంది ఉద్యోగులు తినడానికి తిండి లేక తల్లితండ్రులను హాస్పటల్లో ట్రీట్మెంట్ చేసే పరిస్థితులలో లేరు వారి పిల్లలకు ఫీజులు కట్టె పరిస్థితిలో కూడా వారు లేరు కనుక కిరాయి ఇళ్లలో ఉంటూ జీవనం గడుపుతున్నారు బయట ప్రవేట్ వ్యక్తుల వద్ద వెళ్లి ఏదో ఒక పని చేసి తమ కుటుంబానికి నెట్టుకొని వస్తున్నారు కావున ఏ పరిస్థితులలో వారు తప్పులు చేశారా లేదా అని కాకుండా మానవత్వంతో ఆలోచించి వారిని వాణిజ్య పన్నుల శాఖలో తిరిగి ఉద్యోగాలు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ వాణిజ్య మరియు ఎక్సైజ్ శాఖ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావుకు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.ఇదే వాణిజ్య పన్నుల శాఖలో పనిచేసిన అధికారులు పదవి విరమణ పొందినారు మరియు కొంతమంది మానసికంగా కుమిలి పోతున్నారు చిన్న స్థాయి ఉద్యోగులు వారి కుటుంబాలను నెట్టుకుంటూ వస్తున్నారు కావున ఒక్కసారి వారి గురించి వారి కుటుంబాల గురించి వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారిని మిగిలిన వారిని అందరిని వాణిజ్య పన్నుల శాఖలో తిరిగి విధులలో తీసుకోవాలని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు మహమ్మద్ ముజాహిద్ విజ్ఞప్తి చేశారు.వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఎంతోమంది ఉద్యోగులు వారి అందరికీ అన్ని రకాలుగా సహాయం చేస్తూ ఎన్నో సంవత్సరాలనుండి ప్రమోషన్ల కొరకు ఎదురుచూస్తున్న వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చి ఇతర ఏదైనా సమస్యలు ఉండి కూడా కమిషనర్ ఎం రఘునందన్ రావు కలిసి చెప్పుకున్నా ఉద్యోగి సమస్య కూడా పరిష్కరించటంలో మొదటి స్థానంలో సాయం చేసే వ్యక్తి మన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.తిరిగి వాణిజ్య శాఖలో మాకు ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్నారు మానసికంగా కుమ్ములిపోయి ఉన్న ఉద్యోగులను ఒక్కసారి వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వారికి వెంటనే వాణిజ్య పన్నుల శాఖలో తిరిగి ఉద్యోగాలు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని మనస్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ తెలంగాణ స్టేట్ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావుకు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

లింగ నిర్ధారణ చేసే కఠిన చర్యలు తప్పవు

-జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 21 : పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. కె ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. ఇందులో 2 నాన్ ఫంక్షన్‌లో ఉన్నాయి అని అన్నారు. వీటిలో ప్రతి నెల 8 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నా ము అని అన్నారు.ఈ నెల కూడా తనిఖీ నిర్వహించాము అని అన్నారు. మన జిల్లా లో లింగ నిష్పత్తి ప్రతి 1000 మంది మగ పిల్లలకు 934 ఆడ పిల్లలు ఉన్నారు. ఈ తారతమ్యాన్ని తగ్గించాలి అని, ఆడ పిల్లల పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదివిద్దాం అని అన్నారు. ఆడ బిడ్డ అయినా మగ బిడ్డ అయిన సమానమే అని అన్నారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నాము అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు అన్నారు. అలాగే ఫారం ఎఫ్ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ వి వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి మరియు పిసి పిఎన్ డిటి నోడల్ ఆఫీసర్ , డాక్టర్ బి శ్రీరాములు డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ, డా.రవీ, పిల్లల వైద్య నిపుణులు, డా. శ్రీ నయన గైనకాలజిస్ట్, శ్రీ పి.రాకేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీమతి ఆలేటి స్వప్న జిల్లా సమైక్య అధ్యక్షురాలు, ఇతర ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి మరియు ఎస్.వెంకటేశ్వర్లు , జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల ను డి. ఎం ఎచ్ ఓ ఆకస్మిక తనిఖీ

పెద్దపల్లి పట్టణం లో ప్రణీత్ పిల్లల హాస్పిటల్, ప్రైమ్ డయాగ్నొస్టిక్ కేంద్రం, నిత్య డయాగ్నొస్టిక్ కేంద్రంల ను ఆకస్మికంగా తనకీ నిర్వహించారు. రికార్డు లు, సిబ్బంది వివరాలను వారి అర్హతలను , బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

"పిట్టల"కు అవకాశం లాభించేనా?

-హుజురాబాద్లో 24 వ వార్డు నుండి పిట్టల సతీమణి స్వర్ణలత పోటీ?

చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 21 : హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సి మహిళకు రిజర్వు కావడంతో చాలా మంది ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన పిట్టల మొగిలి మున్సిపల్ పీఠంపై గురిపెట్టినట్టు తెలుస్తోంది. మొగిలి ఎన్ ఎస్ యూ ఐ కార్యకర్తగా 1990 లో తన ప్రస్థానం ప్రారంభించారు. నాటి కాంగ్రెస్ దిగ్గజాలు సింగాపురం రాజేశ్వర్ రావు, కెప్టెన్, కేతిరి సాయిరెడ్డి, సుదర్శన్ రెడ్డిల శిష్యునిగా పనిచేసారు. మొగిలి ఇక్కడ జరిగిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. అన్ని ఎన్నికల్లోనూ క్రియాశీల పాత్ర పోషించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పనిచేసారు. అలాగే రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖన్ సింగ్ ముఖ్య అనుచరునిగా ఉన్నారు. తన సతీమణి పిట్టల స్వర్ణలతకు 24 వ వార్డునుండి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని అయన నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ను కలిసి కోరినట్లు తెలుస్తోంది.

ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 21 : కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మహారాజ్ అహ్మద్ ఖాన్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు మెహరాజు అహ్మద్ ఖాన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తోపాటు పలువురు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏడవ వార్డు మెంబర్ పంజా సాయిరాంగౌడ్ సిద్దిపల్లి సర్పంచ్ బంగారి కళ్యాణి -మహేష్ ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్, మల్యాల మహేష్ గౌడ్.బంగారి మహేష్, నజీబ్, సౌఖత్ ఖాన్, జావీద్ తదితరు పాల్గొన్నారు.

రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లు తిప్పితే కఠిన చర్యలు

-ఎస్సై చంద్రకుమార్

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (సుల్తానాబాద్), జనవరి 21 : కేజీ వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ ఎస్సై చంద్ర కుమార్ హెచ్చరించారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని మండలంలోని నీరుకుల్లా గ్రామంలో కేజీవీల్స్ తో రోడ్డుపై తిరుగుతున్న ట్రాక్టర్ ను ఎస్సై చంద్రకుమార్ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం నీరుకుల్లా అనుబంధ గ్రామమైన రంగం పల్లె కి చెందిన సాగర్ రావు కు చెందినదిగా గుర్తించామన్నారు.రోడ్ల పై కేజీవీల్స్ తో ట్రాక్టర్ లు నడపడం వల్ల రోడ్లు పూర్తిగా చెడి పోతున్నాయని గుంతలు ఏర్పడి ఇతర ప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతున్నాయని అలాగే గ్రామంలో ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు 108 వాహనం, పోలీస్ వాహనాలు ఇతర ఎమర్జెన్సీ వాహనాలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రైతులు, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు ఎవరు కేజీవీల్స్ తో రోడ్ల పై సంచరించవద్దని హెచ్చరించారు. పై ఆదేశాలను ధిక్కరించి రోడ్లపై కేజీ వీల్స్ తో సంచరిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదుపులోకి తీసుకున్న ట్రాక్టర్ ను తహసిల్దార్, సుల్తానాబాద్ కు తరలించగా తహశీల్దార్ భషీరుద్దీన్ 5 వేల రూపాయలు జరిమాన ను విధించారని తెలిపారు.

హుజురాబాద్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరేస్తాం

-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

-హుజురాబాద్లో బిజెపి ర్యాలీ

చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 21 : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్, భారత్ మాతాకి జై.. జై మోడీ నినాదాలతో పాటు బిజెపి అనుకూల నినాదాలు చేస్తూ.. బీజేపీ కార్యకర్తలు ర్యాలీలో హోరెత్తించారు. ఈ సందర్భంగా గంగాడి మాట్లాడుతూ.. పట్టణంలో బీజేపీ బలంగా ఉందని, గతంలోనూ.. అన్ని వార్డుల్లో చెప్పుకోదగ్గ ఓట్లు స్థానాలు సాధించిందని గుర్తు చేసారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకు, అలాగే పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి టికెట్లు ఇస్తామని, వారి గెలుపుకు కృషి చేస్తామని అయన అన్నారు.

నితిన్ నబీన్ గొప్ప కాషాయ నేత -

బిజెపి జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన యువనేత నితిన్ నబీన్ సామాన్య కార్యకర్త నుండి ఎదిగారని, అయన నాయకత్వంలో బీజేపీ మరిన్ని విజయాలు సాధిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. నితిన్ నబీన్ నియామకం పురస్కరించుకుని హుజురాబాద్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. యువకుడిగా బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారని, పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. పార్టీలో ఇక ముందు యువనేతలకు భవిష్యత్తులో పుష్కలమైన అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎర్రం మహేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్, యాంసాని శశిధర్,సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, సబ్బని రమేష్, అంకటి వాసు, కొలిపాక వెంకటేష్ జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పోరేట్ స్థాయి విద్యానందించడమే ప్రభుత్వ లక్ష్యం

-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

-అంగన్వాడి భవనం,మురికి కాలువల నిర్మాణాలకు భూమి పూజ

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 21 : పేదలకు కర్పోరేట్ స్థాయి విద్యానందించడమే ప్రభుత్వ లక్ష్యమని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం లోని రాజన్నపేట గ్రామంలో అంగన్వాడీ భవనం మురికి కాలువ నిర్మాణాలకు బుధవారం సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బాపురెడ్డి లు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో ఇప్పటికే 18 అంగన్వాడి భవనాలను మంజూరు చేశామని అన్నారు రాజన్నపేట గ్రామంలో ఉపాధి హామీ కింద పన్నెండు లక్షల రూపాయల చొప్పున రెండు అంగన్వాడీ భవనాలను మంజూరు చేశామని అన్నారు అంతేకాకుండా ఎస్సీ కాలనీలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో మురికి కాలువ నిర్మాణాన్ని కూడా ఎస్డి ఎఫ్ పండు కింద ఇవ్వడం జరిగిందన్నారు త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాలని సర్పంచ్ కల్లూరి బాపిరెడ్డిని కోరారు. ఈ అంగన్వాడి భవనాలలో. 15 పూర్తి కావడానికి వస్తున్నాయని తెలిపారు పేద విద్యార్థులు విదేశాలలో చదువుకున్న వారికి కూడా ప్రభుత్వం ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో గురుకులాల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఏ ఒక్క పాఠశాల అద్దె గదులలో ఉండరాదు అని ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమన్నారు మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఆర్టీసీ బస్సులను కూడా మహిళలకే రుణాలపై వారిని వారి కాళ్ళ పైన నిలబడే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు మహిళా సాధికారిక పట్ల ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మహిళా ప్రజా ప్రతినిధులు కూడా సమాజంలో ముందుండి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య రాజన్నపేట ఉప సర్పంచ్ యాదగిరి మాజీ సర్పంచ్ ముక్క శంకర్ నాయకులు షేక్ గౌస్ బండారి బాల్ రెడ్డి వార్డు గుర్రాల రాజిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కవి కట్ల శ్రీనివాస్‌కు నవ సాహితీ జాతీయ యువ ప్రతిభా పురస్కారం

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 21 : రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకూరు పల్లికి చెందిన యువ కవి కట్ల శ్రీనివాస్ ప్రతిష్టాత్మకమైన నవ సాహితీ జాతీయ యువ ప్రతిభా పురస్కారం అందుకుని గర్వకారణంగా నిలిచారు.అంతర్జాతీయ సాంస్కృతిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అందించే ఈ పురస్కారాన్ని,బుధవారం రోజున విజయవాడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జాతీయ యువ ప్రతిభా పురస్కారాన్ని శ్రీనివాస్‌కు అందించారు.తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న ప్రతిభావంతులకు ఈ పురస్కారాన్ని ప్రధానం చేసారు. ఇటీవల కాలంలో యువ కవి శ్రీనివాస్ రాసిన రచనలు సమాజానికి చైతన్యాన్ని పెంపోందించే విధంగా ఉన్నాయని, అందుకే ఈ అవార్డును అందించామని సంస్థ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారు తెలిపారు.ఈ పురస్కారాన్ని పూర్వ కవుల వారసుల సమక్షంలో అవార్డును శ్రీనివాస్ అందుకున్నారు .ప్రస్తుతం శ్రీనివాస్ హైదరాబాద్ లో గల కొంపల్లి లోని శ్రీ చైతన్య పాఠశాలలో (ఖ-5 బ్రాంచ్) ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నాడు.తనకు ఈ గౌరవాన్ని అందించిన సంస్థ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షులు ఈశ్వరీ భూషణం, మరియు కార్యదర్శి

పార్థసారధిలకు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డును అందుకున్న శ్రీనివాస్ ను శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం-ూ+వీ, ప్రిన్సిపాల్, డీన్, ఇంచార్జ్ లు మరియు ఉపాధ్యాయులు బాకూర్ పల్లి సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

ఎన్‌సిసి క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,జనవరి 21 : గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఎన్నికల సమయంలో ట్రాఫిక్ విధుల్లో అత్యంత సమర్థవంతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్‌సిసి క్యాడెట్‌ల సేవలను గుర్తించి, వారిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించారు. బుధవారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాడెట్ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎన్నికల వంటి కీలక సమయాల్లో పోలీసు శాఖకు అండగా నిలిచి, శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్‌సిసి క్యాడెట్లు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.వారిలోని సేవా దృక్పథం ,సమయపాలన అభినందనీయమని పేర్కొన్నారు.క్యాడెట్‌లను సమన్వయం చేస్తూ పోలీసు శాఖకు పూర్తి సహకారాన్ని అందించిన ఎన్‌సిసి అధికారులను సీపీ గారు శాలువాలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికలను అందజేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు, నగరంలో ట్రాఫిక్ నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భవిష్యత్తులో కూడా ఎన్‌సిసి క్యాడెట్ల సేవలను వినియోగించుకుంటామని సీపీ వెల్లడించారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావడం వల్ల వారికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు, కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్,మేజర్ రవీంద్ర బాబు ఇతర పోలీస్ అధికారులు మరియు ఎన్‌సిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలి

-ఆర్.జి.త్రీ , జియం సుంకర మధుసూదన్

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 21 : నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించు కోవాలని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జీ .ఎం కార్యాలయము లోని సమావేశ మందిరం నందు సంబంధిత అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో భద్రత, యంత్రాల పనితీరు, ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా మొదలగు అంశాల పై చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను రక్షణ తో సాధించు కోవాలని, భారీ యంత్ర లను పూర్తి స్థాయి లో ఉపయోగించు కోవాలని, అందుకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు, ఆపరేటర్స్ సహకరించాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించు కోవడానికి కృషి చేయాలని భద్రత విషయంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదని, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శంకర్, ఐఇడి డిజియం బి.టి. మురళీ కృష్ణ, సి హెచ్పి డిజియం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, విభాగాధిపతులు రాజా రెడ్డి, రాజేంద్ర కుమార్, సుదర్శనం, రవి చరణ్, రాజేశ్వరి, మేనేజర్లు పాపయ్య, కె.వి.రామరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.